Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 50 పేజీలు 8 వెల : 5 మంగళవారం 12 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2వ

## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు విద్యాశాఖ వెల్లడి


2వ

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు


2వ

## ఇడి విచారణకు హాజరైన రానా

# టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

## డ్రోన్ టెక్నాలజీతో అంటు వ్యాధుల నివారణ

## అవేర్ 2 ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

సరకు రవాణాకు లాజిస్టిక్ కార్పొరేషన్ ఏర్పాటు కార్పొరేషన్ ద్వారానే అన్ని మార్గాల సరకు రవాణ

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించి అసాంఘిక కార్యకలాపాలను అణచివేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, జీరో మలేరియా లక్ష్యంతో ముందుకు సాగాలని ఆదేశించారు. డ్రోన్ల సాయంతో హాట్ స్పాట్‌లను గుర్తించి, వెంటనే కంటామినేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణతో రౌడీ షీటర్లలో భయాందోళన కలిగించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలోని ఆర్టీజిఎస్‌ను సందర్శించి 'అవేర్ 2.0'ను ప్రారంభించారు. అవేర్ డాష్‌బోర్డ్ ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో నీటి లభ్యతను పరిశీలించారు. అలాగే రియల్ టైమ్ స్క్రీన్‌పై వాహనాల ట్రాఫిక్ రద్దీని పరిశీలించి, తక్షణ చర్యలకు సూచనలు ఇచ్చారు. అనంతరం సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీజిఎస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, ఎఐ సాంకేతికత ద్వారా గాలి నాణ్యతను మానిటర్ చేయాలని సూచించారు. ఈ మీటింగ్ లో అవేర్ డేటా అక్విజిషన్ ట్రాకర్ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అధిక వర్షపాతం

పడే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి, స్థానిక సాగునీటి సంఘాలు, సంబంధిత ఇంజనీర్లను ముందస్తు చర్యలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర సమీక్షలో ప్రజా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, నేర నియంత్రణ వంటి అంశాలపై -టె-క్నాలజీ ఆధారిత పథకాలను సీఎం ముఖ్యంగా ప్రస్తావించారు.



# నేడు పులివెందుల జడ్పీటిసి ఎన్నిక

## పోలింగ్ బూత్‌లు మార్చాలన్న వైకాపా అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు

కడప: మంగళవారం పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. అయితే ఈ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో కోరారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు- జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లతోపాటు- ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు- హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు. ఇక పులివెందుల జడ్పీటీ-సీ పరిధిలోని గ్రామాలు సమస్యాత్మకం కావడంతో.. దాదాపు 700 మందితో భారీ భద్రతను పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. మరోవైపు ఈ జడ్పీటీ-సీ ఎన్నికలను అటు- అధికార కూటమితోపాటు- ఇటు- వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠత నెలకొంది.



# తొలిసారిగా ప్రజలు స్వేచ్ఛగా ఓటు

## జగన్ తదితరుల అహంకారంపై ప్రజల తిరుగుబాటు

## పులివెందుల జడ్పిటిసిపై హోంమంత్రి అనిత వ్యాఖ్య

అమరావతి: జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ జగన్ ఇలాకా పులివెందులలోని ప్రజలు తొలిసారిగా ప్రజాస్వామ్యం రుచి చూస్తున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. తొలిసారిగా ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయబోతున్నారని అన్నారు. సోమవారం అమరావతి లో మంత్రి వంగలపూడి అనిత విలేకర్లతో మాట్లాడతూ.. పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచు కున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అండ్ కో ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో ఓటమి భయం పట్టుకున్నందుకే వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.వైఎస్ జగన్‌కు విలువలంటే తెలియదని.. అలాంటి ఆయన విలువల గురించి మాట్లాడడం సిగ్గుచేటు- అని చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నిక జరుగుతుండటం చూసి ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారన్నారు. బలవంతపు ఏకగ్రీవాలు చేసుకునే స్థాయి నుంచి 11 మంది అభ్యర్థులు స్థానిక జెడ్పీటీసీ ఎన్నిక బరిలో ఉండటం ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. పోలింగ్ బూత్ మార్చే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగిన పక్రియపై వైసీపీ నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధికి, ఎన్నికల సంఘం అధికారాలపై ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్‌కు కనీస అవగాహన లేక పోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. నెలలో 20 రోజులు బెంగుళూరులో ఉంటూ గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లను కలిసేందుకు వచ్చే జగన్‌కు వాస్తవ పరిస్థితులు ఏం తెలుసు? అని ఆమె ప్రశ్నించారు.


2వ

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

అప్రమత్తం అయిన సహాయక బృందాలు

అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక


2వ

## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా



# ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

## కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ

## బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా

గజ్వేల్: కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

### ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు

న్యూఢిల్లీ:విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్ధేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెస్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్: పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు- వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జివొ జారీ చేసింది. అయితే ఇటీ-వలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (కఈఊ÷) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖ అధికారులు పునరాలోచనలో పడ్డారు.

దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ (÷ుషర ఈశె ఊశప) ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు- విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

## ఇడి విచారణకు హాజరైన రానా

హైదరాబాద్: బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో సినీ నటుడు దగ్గుబాటి రానా సోమవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు రానాను సుమారు నాలుగు గంటలపాటు- విచారించారు. విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో రానా బ్యాంకు లావాదేవాలపై అధిరాకారులు విచిరించినట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు తీసుకున్న పారితోషకం ఇతర వివరాలపై ఇడి అధికారులు రానాను ప్రశ్నించినట్లు- తెలిసింది. రానా తన బ్యాంకు సంబంధించిన లావాదేవీల వివరాలు అధికారులకు అందించారు. బెట్టింగ్ యాప్ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి వరుసగా నిందితులను విచారిస్తోంది. ఇప్పటికే నటు-లు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకోండ, తాజాగా రానాను విచారించగా, రేపు నటి మంచులక్ష్మిని సైతం ఇడి అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని మంచు లక్ష్మికి అధికారులు నోటీ-సులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌పై నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు 29 మందిపై రాష్ట్రంలోని పలు చోట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల ఆధారంగా ఇడి రంగంలోకి దిగింది.

# ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణం

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలకు నాంది పలుకుతూ, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ నాబార్డ్ మరియు ఆంధప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ)లు ఆక్వా ఎక్స్చేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం విజయవాడలో జరిగిన ఈ ఒప్పందం కింద రొయ్యల సాగుదారులకు ఐఓటీ- పరికరాల వినియోగంతో కూడిన ప్రత్యేక రుణ మోడల్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఉప మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.కె. సూద్ హాజరయ్యారు. నాబార్డ్ ఆంధప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) శ్రీ ఎం.ఆర్. గోపాల్, ప్రధాన కార్యాలయ సీజీఎంలు శ్రీ మణికుమార్, డాక్టర్ ఏ.వి. భవానీ శంకర్, ఏపీజీబీ ఛైర్మన్ శ్రీ ప్రమోద్‌కుమార్ రెడ్డి, శ్రీమతి రేణు నాయర్, జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అలాగే ఆక్వా ఎక్స్చేంజ్ సీఈఓ పవన్ కృష్ణ కొసరాజు పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా రొయ్యల సాగుదారులను తక్కువ వడ్డీ రేట్లతో అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకువస్తూ, అనధికార రుణాలపై ఆధారాన్ని తగ్గించనున్నారు. ఐఓటీ- పరికరాల వాడకంతో నీటి నాణ్యత, ఆహార వినియోగం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలను తక్షణమే పర్యవేక్షించవచ్చు. ఇది ఉత్పాదకతను పెంచి, ప్రమాదాలను తగ్గించి, సాంకేతిక ఆధారిత స్థిరమైన ఆక్వాకల్చర్‌కు సహకరిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత రొయ్యల ఎగుమతుల్లో కీలక స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగ సామర్థ్యాన్ని మరింతగా విస్తరించేందుకు సాంకేతికతను, సంస్థాగత మద్దతును సమన్వయంతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం



హైదరాబాద్:హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్‌ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది.ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు- ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. రానున్న నాలుగైదు రోజులపాటు- హైదరాబాద్ తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని..

13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

### మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
### ఐటి కార్డు చూపి నిర్దేశిత బస్సుల్లో ప్రయాణం
### ఆగ్గ 15 నుంచి ప్రాంభం కానున్న పథకం




అమరావతి: సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ఒక్కో హామీని అమలు చేస్తూ వస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందుబాటు-లోకి రానుంది... ఇక, స్త్రీ శక్తి స్కీమ్ ఆగస్టు 15 నుంచి ప్రారంభంపై ఉత్తర్వులు జారీ చేసింది ఆంధప్రదేశ్ ప్రభుత్వం.. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు. అల్ట్రా పల్లె వెలుగు... సిటీ- ఆర్డినరీ.. మెట్రో.. ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణం చెయ్యచ్చు. ఆంధప్రదేశ్ నివాసులైన మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు - ఐడీ ప్రూఫ్‌తో ఉచిత ప్రయాణానికి అర్హులు.. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు ఈ స్కీమ వర్తించదు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసీ బస్సులకు ఈ స్కీమ్ నుంచి మినహాయింపు ఇచ్చారు.. స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు- ప్రభుత్వం వెల్లడించింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నారు.. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.. అర్హులైన

ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు- జారీ చేయనుండగా.. ఆ ఖర్చును ఆర్టీసికి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుంది ... రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడి కైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.. రాష్ట్రం వ్యాప్తంగా 8,459 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం కేటాయించారు. ఏడాదికి ఈ పథకం అమలు వలన కోసం రూ.1,950 కోట్లు- కేటాయించ నుంది ప్రభుత్వం.. ఇక, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు.. కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చించి.. అమోదం తెలిపారు.. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు- మొదలు అయ్యాయి.. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు.. గుర్తింపు కార్డు మాత్రం ప్రయాణ సమయంలో చూపించాలి.. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్ కార్డు.. పాన్ కార్డు కొన్ని గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటు-ందని స్పష్టం చేశారు.. ఈ పథకం అమలు కోసం మొత్తం ఏపీఎస్ ఆర్టీసీకి 11,500 బస్సులు ఉండగా.. 8,459 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది.. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.. ఈ ఏడాదికి ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,950 కోట్లు- నిధులు ఖర్చు చేయనుంది.. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కొత్తగా 700 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసింది.. వచ్చే రెండేళ్లలో మరో 1400 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.. అలాగే అవసరమైన సిబ్బందిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇప్పటి వరకు పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంపై ఉత్తర్వులు జారీ చేసింది..

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

### ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
### తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు
### ఢిల్లీ అధికారులకు సుప్రీకోర్టు కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ: దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దీవాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దీవాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం



ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా

గాంధీనగర్: బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు.

పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు-ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది.

అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉత్తేజిత దినపత్రిక



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి.. ఎస్సై

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు .**

**మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు**

**హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి**

**పల్లె నిద్రలో పాల్గొన్న బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ తిరుపాలు**



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**

. ఆగస్టు 11 -: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్.ఐ పూజారి తిరుపాలు తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు మండల పరిధిలోని కోనేటమ్మ పల్లె గ్రామంలో ఎస్.ఐ పూజారి తిరుపాలు ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు , అన్నదాత సుఖీభవ , హెల్మెట్ , మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రజలకు సూచించారు.

గ్రామంలో ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులన్నీ నాణ్యతగా పరిష్కరిస్తాం: తహసిల్దార్ వెంకటలక్ష్మి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని ప్రతి దరఖాస్తును నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. పోలకల్ గ్రామానికి చెందిన రాజు ఎల్పిఎం సబ్ డివిజన్ చేయాలని దరఖాస్తు చేసుకున్నారని, అలాగే ముడుమాల గ్రామానికి చెందిన జయమ్మ పాస్ బుక్కు కొరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, ఏపీఓ రామన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఆర్ ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

**ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది**

**ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు**

**హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ**

న్యూఢిల్లీ: రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రిందించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా
ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు.

జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

**కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ: ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ
ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# వచ్చే మూడురోజులు భారీ వర్షాలు

## హెచ్చరి జారీ చేసిన భారత వాతావరణ శాఖ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు- 40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా ఆగస్టు 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఒఃఉ హెచ్చరించింది. ఆగస్టు 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు-ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దింతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే
చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న
రాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# పార్లమెంట్‌లో అదే రభస

న్యూఢిల్లీ: ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మ-క్కై-÷-కందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

న్యూఢిల్లీ: బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.
బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.
పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది.

ఉత్తేజిత దినపత్రిక

# ఎన్టీఆర్ కాలనీ నీ అభివృద్ధిని విస్మరించిన పాలకులు అధికారులు గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అభివృద్ధి అంటే ఇదేనా సిపిఎం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు ఆగస్టు 11 సోమవారం సిపిఎం.పార్టీ పట్టణ నాయకులు బి రాముడు కే కృష్ణ వార్డు సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ దాదాపు 20 సంవత్సరముల నుండి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు నివసిస్తున్నారని వీరికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు కీర్తిశేషులు బివి మోహన్ రెడ్డి గారు స్థాపించిన అన్న గారి కాలనీ ఎన్టీఆర్ కాలనీ ఈ పేరు మీద అభివృద్ధి చేయకుండా కౌన్సిల్ సమావేశంలో ఈ వార్డు సమస్యలు ఐదు ఆరు వార్డులలో తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యలైనా రోడ్లు డ్రైనేజీలు అధ్వాన స్థితిలో ఉన్నాయ నీ తెలిపారు ఎమ్మిగనూరు టౌన్ గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా పేరు పొందిన ఎప్పటికీ కేవలం సర్కిల్ చుట్టూ కలర్ లైట్లు తప్ప వార్డులలో మౌలిక సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది పాములు దోమలు బెడద ఉన్నదని మరియు వర్షం వచ్చినప్పుడు ప్రతిసారి మురికి గుంతలుగా

ఉన్నాయని వీటివల్ల దోమలు విపరీతంగా సమస్య ఉన్నదని తెలిపారు రోడ్డు కోసం రెండు సార్లు భూమి పూజ చేశారని కానీ నేటి వరకు రోడ్డు సౌకర్యం లేదు డ్రైనేజీ సౌకర్యం లేదు దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని సిపిఎం నాయకులు తెలిపారు తక్షణమే ఎన్టీఆర్ కాలనీ అభివృద్ధి కొరకు మున్సిపల్ కమిషనర్ గారు మా వార్డుకు రావాలని సిపిఎం నాయకులు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రజాసంఘాల నాయకుల మోహిన్ ఉస్మాన్ వలి సుభాన్ బర్మాజి నరసింహులు జి రెహ్మాన్ కాలనీవాసులు పాల్గొన్నారు

## దివ్యాంగుల ఐక్యత వర్ధిల్లాలి... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లను పెంచాలి.!

**- రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు ఆగస్టు 11 సోమవారం డిఈఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మా దివ్యాంగ సోదర, సోదరిమణులకు గత ఎన్నికల టైం లో మేము అధికారంలోకి రాగానే ఆరువేల పెన్షన్ల పెంపుతో పాటు ఇతర ఎన్నో హామీలను, రాయితీ రిజర్వేషన్లను అమలు పరుస్తామని హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి రాగానే ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చాలేదని అందుకు గాను నిరసనగా తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులందరూ ఐక్య వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 13వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో "దివ్యాంగుల మహ గర్జన" ను నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి తెలంగాణలోని దివ్యాంగులందరూ ఐకమత్యంతో తరలి రావాలని, జయప్రదం చేయాలని అదేవిధంగా ఈ "వికలాంగుల మహ గర్జన"

కార్యక్రమ నిర్వహణ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిఈఎఫ్ కార్యవర్గం పూర్తిస్థాయి మద్దతును ప్రకటిస్తున్నామని ఇందుకు సంబంధించిన తగిన సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు ఈ కార్యక్రమానికి సంఘీభావంగా పెద్ద ఎత్తున తరలి వెళుతున్నామని తెలిపారు, ముఖ్యంగా దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనను ఇలాంటి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కంది,సజ్జ,వేరుశనగ పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలి.**

**మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

మండల వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల పంటలు సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ తెలియజేశారు.సోమవారం రోజున వ్యవసాయ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది,సజ్జ,వేరుశనగ పంటలకు సరైన సమయంలో మంచి వర్షాలు కురిసాయని, పంటలు సాగుచేసిన పొలాలలోఎక్కడైనా నీరు నిల్వ ఉంటే,నీరు వెళ్ళిన తర్వాత



పొటాష్ ఎకరాకు 15 కేజీలు,యూరియా ఒక 20 కేజీలు పైపాటుగా చల్లవలెనని, అలాగే 13 0 45 ఎకరాకు ఒక కేజీ చొప్పున పిచికారి చేయవలెనని,తెగుళ్లు ఏదన్న ఆశించి ఉంటే బ్లైటాక్స్ అనే మందును లీటర్ నీటికి మూడు గ్రాములు చొప్పున కలిపి వేరు వ్యవస్థ దగ్గర పిచికారి చేసినట్లయితే అన్ని పంటలు మెరుగ్గా ఉంటాయని ఆయన తెలియజేశారు.కావున రైతులందరూ ఈ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ తెలియజేశారు.

## మండలంలో యూరియా కొరత లేదు: ఏ.ఓ మల్లేష్ కుమార్

**సి బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 11**



సి.బెళగల్ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో 51 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అలాగే ఎరువు,పురుగు మందుల దుకాణాలలో 135 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తెలిపారు. సోమవారం వ్యవసాయ సిబ్బందితో కలిసి పత్తి పంటలను పరిశీలించారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలో 74.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, వర్షాల వల్ల రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని తెలిపారు. ప్రతి పంట పొలాల్లో ఎక్కువగా నీరు ఉంటే బయటికి పంపాలని రైతులకు సూచిసూచించారు.నీరు ఎక్కువగా ఉన్నప్పుడు పత్తి పంటలో కాయ తొలుచు పురుగు ద్వారా ప్రతి పంట నష్టం వాటిల్తుందని తెలిపారు. పత్తి పంటలో పూత, పిందెరాలడం ఉన్నట్లయితే నాప్తలిన్ ఆసిడ్ 10 పిపియం ద్రావణాన్ని ఒకటి లేదా రెండుసార్లు10 నుంచి 15 రోజుల మధ్యకాలంలో అవసరాన్ని బట్టి పిచికారి చేసుకోవాలని, తద్వారా పూత, పిందెరాలడం కొంతవరకు నివారించవచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారి వెంట విఎఏ ఆసిఫ్, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



## కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కలిసిన ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

ఉమ్మడి జిల్లాల సహకార బ్యాంకు చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి ను ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్ రాయల్ సోమవారం రోజున కర్నూలు నందు ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా ఆయనను కలసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు.అనంతరం ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్ప వేణు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో గల సొసైటీల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ను కోరినట్లు ఆయన తెలియజేశారు.అదేవిధంగా రైతుల ప్రయోజనాల కొరకు సొసైటీల నందు కొత్త పథకాలను ప్రవేశపెట్టి వారిని ఆదుకోవాలని ఆయన తెలియజేశారు. రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను సొసైటీలు ద్వారా అందించే కార్యక్రమాలను నిర్వహించాలని చైర్మన్ కోరినట్లు ఆయన తెలియజేశారు. అనంతరం కర్నూలు కేడిసిసి బ్యాంక్ సీఈవో రామాంజనేయులు ను కూడా మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటీ సీఈవో గిడ్డయ్య, ఉప్పర్లపల్లె టిడిపి సీనియర్ నాయకులు నీలా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక వేళ వైసీపీ అరాచకాలను ఖండిస్తూ మంత్రి సవితమ్మ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 11 సోమవారం

గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా తాము వ్యవహరిస్తే విపక్షాలు ప్రజల్లో ఓట్లడగడానికి వచ్చేవా అని మంత్రి సవితమ్మ సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిస్తున్న ఉపఎన్నికను రాజకీయం చేసి లబ్ధిపొందాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బెంగళూరు నుంచి వైఎస్ జగన్ ఫోన్లు చేస్తూ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో వివేకా హత్య కేసులో సాక్షి పత్రికలో నారాసుర రక్త చరిత్ర అంటూ తప్పుడు ప్రచారం చేసినవాళ్లే ఇప్పుడు సేవ్ డెమోక్రసీ అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కేవలం తమ ప్రభుత్వం ఏడాదిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. పులివెందులలో నిజమైన అభివృద్ధి చంద్రబాబు గారి పాలనలోనే జరిగిందని వెల్లడించారు. జడ్పీటీసీ ఎన్నికలో ప్రజలు స్వచ్ఛందంగా ఓటేస్తే తమ ముసుగు తొలిగిపోతుందనే ఆందోళన జగన్‌లో కనిపిస్తోందని తెలిపారు.

## 13న జరిగే విజ్ఞాన మేళను జయప్రదం చేయండి



**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

బేతంచర్ల పట్టణంలోని సరస్వతి విద్య పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 13న జరిగే ఉమ్మడి జిల్లాల విజ్ఞానమేలను జయప్రదం చేయాలని సరస్వతి విద్యా మందిర్ పాఠశాల యాజమాన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు హుస్సేన్ రెడ్డి,పుల్లారెడ్డి, లు అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ,అధ్యక్షతన విజ్ఞానమేల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న విజ్ఞానాన్ని సైన్స్ ను పెంపొందించేందుకే విజ్ఞాన మేళ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు అన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జశ్వంత్ రెడ్డి,వెంకటస్వామి, ఉపాధ్యాయులు శ్యామ్ బాబు,రామదాసు,దివ్య, శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## బయో స్టిములెంట్స్ విక్రయాలు జులై నెల వరకే అనుమతి- మండలంలోని డీలర్లు సహకరించాలి- అమ్మితే తగిన చర్యలు తీసుకోబడును.



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 11 సోమవారం మండలంలోని డీలర్లు అందరికీ తెలియజేయడమేమనగా కేంద్ర ప్రభుత్వం అనగా మే 26 తారీఖున 2292 గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం జూలై నెల వరకు మాత్రమే అనుమతి ఉంది. తర్వాత బయో స్టిములెంట్స్ం- ఫామ్ లో ఇంక్లూడ్ అయ్యి ఉంటే మాత్రమే అమ్ముకోవాలి. అనుమతిలేని G2 మరియు G3 అలాంటివేమి కూడా అమ్మకూడదు. ఒకవేళ బయో స్టిములెంట్స్ అనుమతి ఉన్న ప్రొడక్ట్స్ O - ఫారం ఇంక్లూడ్ చేసుకొని మాత్రమే బిజినెస్ చేయాలని. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. కావున O - ఫారం ఇంక్లూడ్ చేయకుండా ఎవరైతే బిజినెస్ చేస్తున్నారో అవన్నీ కూడా కంపెనీలకు వెనక్కి పంపండి ఒకవేళ విజిలెన్స్ అధికారులు,లేక వ్యవసాయ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అనుమతి లేని షాపులో ఉంటే అవన్నీ కూడా స్టాఫ్ సేల్ ఆర్డర్ మరియు సీజ్ చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి దయవుంచి ప్రతి ఒక్క డీలరు సహకరించాలి అని కోరడమైనది.మదిరేపల్లిశివశంకర్.మండల వ్యవసాయ అధికారి.ఎమ్మిగనూరు.

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 11.**



బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.ఎన్.వి.ఎల్. నరసింహ రాజు అనే భక్తుడు సోమవారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత ప్రతినిధి శ్రీ మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

# గోకులాష్టమి ఆస్థానం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 11.**



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు.శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు.ఆగస్టు 17న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఉట్లను కొడుతూ భక్తులకు ఆనందాన్ని పంచుతారు.ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టండి.

**అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండండి.**

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 11.**



వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలో ఎక్కడా వర్షపునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అధికారులతో నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగా కాలువల్లో పేరుకుపోయిన చేత, మట్టి తొలగించి వర్షపు నీరు, మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. నీరు నిలిచిన ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని అధికారులను ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రతి రోజూ అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయాలని అన్నారు. లక్ష్మీపురం వద్ద ఏర్పాటు చేయనున్న కూడలి వివరాలను స్మార్ట్ సిటీ ఈఈ రవి కమిషనర్ కు వివరించారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, లలిత, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



# హంద్రీ-నీవాలో కృష్ణమ్మ పరవళ్లు..
# మనసు పులకరిస్తోంది

హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లతో మనసు పులకరిస్తోంది: చంద్రబాబు అమరావతి: రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి మనసు పులకరిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ప్రాజెక్టు నిండేలా, ప్రతి చెరువుకు నీరందేలా, చివరి భూములను సైతం తడిపేలా, హంద్రీ-నీవా కాల్వల్లోని నీటి ప్రవాహం రైతన్నల ఆశలను, ఆకాంక్షలను తీరుస్తోందని చెప్పారు. రికార్డు సమయంలో కాల్వల విస్తరణ చేపట్టిన కారణంగానే ఈ సీజన్‌లో చివరి భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోందని తెలిపారు. రైతుల సంతోషం మా సంకల్పానికి మరింత బలాన్నిస్తోందని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.



## ఆదిలాబాద్ ఐటీ టవర్ పురోగతిపై కేటీఆర్ హర్షం

హైదరాబాద్: ఆదిలాబాద్ ఐటీ టవర్ పురోగతిపై మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ద్వితీయశ్రేణి పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించి.. నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్ధిపేటలో ఐటీ హబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు ఆదిలాబాద్ కూడా ఐటీ టవర్ల జాబితాలో చేరిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంకల్పాన్ని కొనసాగిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఐటీ ఉద్యోగాలు అందుబాటులోకి తెచ్చి

యువతకు ఉపాధి కల్పించేందుకు ఆదిలాబాద్‌కు మంజూరైన ఐటీ టవర్ నిర్మాణం పూర్తి కావొస్తున్న సంగతి తెలిసిందే. రెండుమూడు నెలల్లో భవనం పూర్తయ్యేలా పనులు కొనసాగుతున్నాయి.

## అడవి తల్లి బాట గురించి గిరిజన ప్రాంత ప్రజలకు చెప్పండి



అమరావతి: గిరిజన ప్రాంతాల్లో 'అడవి తల్లి బాట' పేరిట చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పడుతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, రెండు వారాలకోసారి శాఖాపరంగా సమీక్షించి నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల స్థితిగతులపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులతో పవన్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పీఎం జన్ మన్ పథకంతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి రూ.1005 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు.

'అడవి తల్లి బాట' పేరుతో రెండు దశల్లో చేపట్టిన పనుల్లో స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని గిరిజన ఆవాసాలను సైతం అనుసంధానించేలా రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పవన్‌కు అధికారులు తెలిపారు.



## ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఆకస్మిక పర్యటన

హైదరాబాద్: వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్ మహా నగరం అతలాకుతలం అవుతున్న పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి పలు ముంపు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈరోజు(ఆదివారం, ఆగస్టు 10వ తేదీ) బల్కంపేట ప్రాంతంలోని బుద్ధనగర్, గంగూబాయి బస్తీ, మైత్రీవనం ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఆకస్మికంగా

పర్యటించి అక్కడ వరద పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు తన ఆకస్మిక పర్యటన అనంతరం సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక.. 'మేక్ ఇన్ ఇండియా'



ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్‌ను మట్టికరిపించిన 'ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక 'మేక్ ఇన్ ఇండియా', మన సాంకేతికత దాగి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరికొత్త భారత్‌ను ప్రపంచం మొదటిసారి చూసిందన్నారు. రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ (%చీుతీవఅంతీు వీశీఎఱ%) ప్రసంగించారు. నవ భారతానికి చిహ్నంగా బెంగళూరు ఎదుగుతోందన్నారు."ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం తొలిసారి సరికొత్త భారత్‌ను చూసింది. మన బలగాలు పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. కొన్ని గంటల్లోనే ఆ దేశాన్ని మోకరిల్లేలా చేశాయి. ఈ విజయానికి మన టెక్నాలజీ, రక్షణా రంగంలో 'మేక్ ఇన్ ఇండియా' శక్తి దోహదపడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. 2014కు ముందు కేవలం ఐదు నగరాలకే పరిమితమైన మెట్రో సేవలు.. నేడు 24 నగరాలకు విస్తరించాయన్నారు.

కేంద్రం కంటే ఎక్కువ ఖర్చు: సిద్ధరామయ్య

బెంగళూరు మెట్రో కోసం కేంద్రం కంటే రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కువ ఖర్చు చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. "ఒప్పందం ప్రకారం మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం, రాష్ట్రం సమానంగా నిధులు సమకూర్చాల్సి ఉంది. అయినప్పటికీ.. రాష్ట్రం ఎక్కువ ఖర్చు చేస్తోంది" అని తెలిపారు. అభివృద్ధి విషయంలో మహారాష్ట్ర, గుజరాత్‌ల మాదిరే కర్ణాటకకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

మేమే బాస్ అనుకునేవాళ్లకు భారత్ వృద్ధి నచ్చలేదు: రాజ్‌నాథ్ సింగ్‌బెంగళూరు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అంతకుముందు బెంగళూరు-బెళగావి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచే వర్చువల్‌గా అమృత్‌సర్-కాట్రా, నాగ్‌పూర్-పుణె వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జెండా ఊపారు.

## 'సత్వర న్యాయం'.. దేశంలోనే ఏపీని ప్రథమ స్థానంలో నిలబెడతా: హోం మంత్రి అనిత

అమరావతి: బాధితులకు సత్వర న్యాయం అందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆధునిక సాంకేతిక పోలీసింగ్‌పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం నిర్దేశిస్తూనే ఉంటారని తెలిపారు. ఏడాది కాలంలో డ్రోన్ పోలీసింగ్, మహిళల భద్రత కోసం శక్తి యాప్, రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతమైన సీసీటీవీ కవరేజ్ వంటి ఆవిష్కరణలతో అద్భుతమైన ఫలితాలొచ్చాయని చెప్పారు. పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రాధాన్యత ప్రాతిపదికన దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు. కేవలం రెండు నుంచి ఆరు నెలల రికార్డు సమయంలోనే దోషులుగా తేల్చి.. న్యాయం వేగంగా అందేలా చూస్తున్నామన్నారు. ప్రజా నమ్మకం, భద్రత, సంక్షేమాన్ని పెంపొందించే ఏకైక లక్ష్యంతో విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీసింగ్ పని చేస్తోందని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.



# పీఎం కిసాన్ సాయం వచ్చి, అన్నదాత సుఖీభవ రాలేదా..

ఏపీ: రైతులకు ముఖ్య గమనిక. అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు రాని వారి కోసం ఏపీ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు పడలేదు. అలాంటి రైతులు సంబంధిత పత్రాలతో రైతు సేవా కేంద్రాలను సందర్శించి.. దరఖాస్తు చేసుకుంటే, అధికారులు వాటిని పరిశీలిస్తారు. అర్హత ఉంటే అర్హుల జాబితాలో చేర్చుతారని అధికారులు చెప్తున్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

రైతన్నలకు అండగా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న నంగతి తెలిసిందే. కేంద్రం పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిపి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ యోజన కింద అర్హులైన రైతులకు ఏటా రూ.20 వేలు పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా ఆగస్ట్ నాలుగో తేదీ అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. వారణాసిలో జరిగిన



కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం కిసాన్ యోజన పథకం కింద అర్హులైన రైతులకు రూ.2000 చొప్పున బ్యాంక్ అకౌంట్లలో జమ చేశారు. ఇక అదే రోజున ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత నిధులు విడుదల చేశారు. సుమారుగా 46 లక్షల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి రూ.5000 చొప్పున జమ చేశారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసినప్పటికీ కొంతమంది రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమ కాలేదు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పథకం కింద సాయం అందలేదు. అలాగే కొంతమంది రైతులకు పీఎం కిసాన్ యోజన కింద రూ.2000 పడినప్పటికీ.. అన్నదాత సుఖీభవ పథకం కింద అందించే రూ.5000 సాయం అందలేదు. దీంతో అలాంటి వారంతా ఆందోళన చెందుతున్నారు. తమకు సాయం అందదేమోననే సందేహంలో ఉన్నారు. అయితే సాంకేతిక సమస్యలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. రైతులు సకాలంలో ఈకేవైసీ పూర్తి చేయకపోవటం, అలాగే రైతుల బ్యాంక్ ఖాతాలు యాక్టివ్‌గా లేకపోవటం, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పెండింగ్ ఉండటం వీటికి కారణాలుగా తెలుస్తోంది. అయితే ఇలాంటి రైతులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది.

ఈకేవైసీ పెండింగ్, బ్యాంక్ అకౌంట్ సమస్యలు, భూమికి సంబంధించిన యజమాని మరణం, భూ హక్కుల బదలాయింపులో సమస్యలు, ఆధార్ కార్డుకు భూమికి అనుసంధానం కాకపోవటం వంటి సమస్యలతో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు పొందలేని వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. పథకానికి తాము అర్హులమేనని నిరూపించే పత్రాలతో రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలి. దరఖాస్తుకు ఆ పత్రాలను జతచేసి అధికారులకు సమర్పించాలి. అధికారులు అర్హతా ప్రమాణాలను పరిశీలించి.. అర్హత ఉంటే లబ్ధిదారుల జాబితాలో చేర్చుతారు. ఆ తర్వాత వారి అకౌంట్లలోకి డబ్బులు జమ కానున్నాయి.

## పాతికేళ్ల తర్వాత జడ్పీటీసీ స్థానానికి ఎన్నిక..

వైఎస్ఆర్ కడప జిల్లా: మాజీ సీఎం వైఎస్ జగన్ ఇలాకాలో జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. ప్రచార పర్వానికి తెరపడనుండటంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. అటు, ఎన్నికల వేడి రాజుకోవడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి. రాజకీయాలు ఊపందుకున్నాయి, ఫలితాలు ఉత్కంఠ రేపుతున్నాయి!

వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని పులివెందుల గ్రామీణ, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలు అసెంబ్లీని తలపిస్తున్నాయి. అధికార టీడీపీ , వైఎస్ఆర్సీపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో హైటెన్షన్ నెలకుంది. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా.. ఆదివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడనుంది. దీంతో తెరవెనుక రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒకసారి మాత్రమే ఎన్నికలు జరిగాయి. 1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నిక జరగడం గమనార్హం. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడింది. ఈ స్థానం వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంతగడ్డ కావడంతో ఆ పార్టీకి సవాల్‌గా మారింది.

పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో ప్రలోభాలకు తెరలేచింది. ఇరు పార్టీలూ బేరసారాలకు తెరతీసినట్టు తెలుస్తోంది. ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వడానికి సిద్ధమైనట్లు సమాచారం. పులివెందుల, ఒంటిమిట్ట సిట్టింగ్ స్థానాలు గతంలో వైఎస్ఆర్సీపీవే. అధికార, ప్రతిపక్షాల పోటాపోటీ ప్రచారాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున భద్రతను ఏర్పాటుచేసి.. నిరంతరం డేగ కళ్లతో నిఘా ఉంచారు.

ముఖ్యంగా పులివెందులలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. పులివెందుల మున్సిపాల్టీలో కలిసిన గ్రామాలు మినహా మిగతా ఐదు ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉప-ఎన్నిక జరుగుతోంది. ఇక్కడ కూటమి అభ్యర్థిగా లతా రెడ్డి.. వైఎస్ఆర్సీపీ నుంచి తుమ్మల హేమంత్ రెడ్డి బరిలో ఉండగా.. 10,601 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇక, ఒంటిమిట్టలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాల పరిధిలోని 24,606 మంది ఓటేయనున్నారు. ఈ ఉప-ఎన్నికలో పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వారి భద్రతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో పోలీసులు వారికి రక్షణ కల్పిస్తున్నారు.

అధికార పార్టీకి పోలీసులు, అధికారులు కొమ్ముకాస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. పోలింగ్ బూత్‌లను మార్చేశారని, గ్రామాల్లో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయలేదని ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఆ పార్టీకి చెందిన నేతలు విజయవాడలో ఆందోళనకు దిగారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీజీపీ కార్యాలయానికి కూడా వెళ్లి దీనిపై ఫిర్యాదు చేశారు.

## దేవదేవుని ఆలయంలో ఇదేం పనులు..

సింహాచలం: అప్పన్న ఆలయంలో రూ. 3 కోట్ల వ్యయంతో చైతన్య విద్యా సంస్థలు కళ్యాణ వేదిక నిర్మాణం చేపట్టాయి. ఇందుకు సంబంధించిన పనుల కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన క్షార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో దాతలు తమ పేర్లను వేసుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ప్రముఖ నగల దుకాణం ఏర్పాటు చేసిన తిరునామంపై దాని పేరు ఉండటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో దాతల సహకారంతో చేపట్టిన పనులపై వారి బ్రాండ్ లేక పేర్లు వేయించడంపై మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పన్న వార్షిక కళ్యాణం నిర్వహించే ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గంటా ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.3 కోట్ల వ్యయంతో ఈ వేదిక నిర్మాణానికి శ్రీ చైతన్య విద్యా సంస్థలు ముందుకొచ్చింది. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. దేవాలయాల్లో ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి దాతలు వారి పేర్లు వేసుకోవడంపై మండిపడ్డారు.



ఇటీవల సింహాగిరిపై వైకుంఠవాసుని మెట్టవద్ద రూ.కోటి వ్యయంతో జీఆర్టీ సంస్థ తిరునామం ఏర్పాటు చేసింది. అయితే, ఈ నామంపై ఆ సంస్థ లోగో వేసుకోవడం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సీరియస్ అయ్యారు.. స్వామివారి నామాల ప్రక్కన వారి పేరు ఎలా వేయిస్తారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే వాటిని తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని ఈవోకు సూచించారు. అలాగే, త్వరలో సింహాచలం దేవస్థానంలో కూడా ట్రస్ట్ బోర్డును నియమిస్తారని అన్నారు.

ఇదే సమయంలో ఎండాడ భూములకు సంబంధించి తనపై, స్పీకర్ అయ్యన్న పాత్రుడుపై వచ్చిన ఆరోపణలను మాజీ మంత్రి కొట్టిపారేశారు.. తక్షణమే ఆ భూములకు సంబంధించి విచారణ చేయించాలని ప్రభుత్వానికి తాను, అయ్యన్న పాత్రుడు కూడా లేఖ రాశామని చెప్పారు. ఆ భూములు నా నియోజకవర్గ పరిధిలో ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం స్వామివారిని దర్శించుకున్న గంటా.. గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంటాకు ఆలయ అధికారులు, వైదిక వర్గాలు ఘన స్వాగతం పలికారు.

శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామివారికి కరాళ చందనం సమర్పణ శనివారం సంప్రదాయబద్ధంగా జరిగింది. వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపిన అర్చకులు.. ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సుగంధద్రవ్యాలు, కస్తూరి మిళితం చేసిన శ్రీగంధాన్ని స్వామివారికి సమర్పించారు. ఆరాధన, బాలభోగం, రాజభోగం అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. అనంతరం సాయంత్రం స్వామి, అమ్మవార్లకు గ్రామ తిరువీధి వేడుక నిర్వహించారు. దేవతామూర్తులను పల్లకిలో అధిష్ఠింపజేసి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు.

## ఇకపై మరింత సాఫీగా దుర్గమ్మ దర్శనం

**భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇంద్రకీలాద్రిపై శాశ్వత కమాండ్ కంట్రోల్ కేంద్రం**

బెజవాడ: ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తుల రద్దీ పెరుగుతుంది. ఒక్కోసారి దర్శనాలకు ఐదారు గంటలు కూడా పడుతోంది. రద్దీని నియంత్రించడానికి అధికారులు నానా తంటాలు పడుతుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. కొండపైనే శాశ్వత కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు నిర్ణయించారు. మహామండపంలోని నాలుగో అంతస్తులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, సీసీటీవీ కెమెరాల ద్వారా ఆలయ పరిసరాలను పర్యవేక్షించనున్నారు. దీని ద్వారా భక్తుల రద్దీని నియంత్రించి, సమాచారం అందించడానికి అవకాశం ఉంటుంది.

బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇంద్రకీలాద్రిపై శాశ్వత కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం చర్యలు చేపట్టిన ఆలయ అధికారులు.. నగర పోలీసుల సహకారం తీసుకుంటున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ఎలా? ఎలాంటి అవసరాలకు వినియోగించాలి? పర్యవేక్షణ తదితర అంశాలపై పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో సీపీ రాజశేఖర్‌బాబుతో దుర్గగుడి అధికారులు దీనిపై చర్చించారు. అనంతరం లబ్బీపేటలోని పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆలయ అధికారులు పరిశీలించి.. నగరవ్యాప్తంగా ఉన్న సీసీటీవీ కెమెరాల నుంచి వస్తున్న ఫీడ్‌ను యాక్సెస్ చేస్తున్న తీరును వారు అడిగి తెలుసుకున్నారు. దుర్గమ్మ ఆలయంలో ఇదే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్లాన్ రూపొందించిన ఇవ్వాలని పోలీసులను ఆలయ అధికారులు కోరారు. ప్రస్తుతం కనకదుర్గ ఆలయం, చుట్టుపక్కల ప్రాంతాల్లో దాదాపు 300 వరకు సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ రికార్డిండులను ఈవో ఛాంబర్, ఈఈ గది, మరో ప్రాంతంలోని టీవీల్లో పర్యవేక్షిస్తున్నారు. అయితే, ఇటీవల గుడికి వచ్చిన ఓ కుటుంబం.. తమ వాహనాలు నగలు చోరీ అయినట్టు ఫిర్యాదు చేసింది. కానీ, ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో కేసు ముందుకెళ్లలేదు. ఇలాంటి సంఘటనలకు చెక్ పెట్టేలా నిఘా కెమెరాలను



పెంచి, పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నారు.

ఇందుకోసం కంట్రోల్ కేంద్రాన్ని మహామండపంలోని నాలుగో అంతస్తులో ఏర్పాటుచేయనున్నారు. పెద్ద వీడియో వాల్‌తో సువిశాలంగా నిర్మించనున్న ఈ కేంద్రం నుంచే పర్యవేక్షణ చేపడతారు. క్యూలైన్లలో భక్తుల రద్దీ, ప్రసాదం పోటు, విక్రయ కౌంటర్లు, ఘాట్ రోడ్డు, తదితర ప్రదేశాల్లో ప్రత్యక్షంగా ఎల్ఈడీలపై వీక్షించే అవకాశం ఉంది. ఈ విజువల్స్‌ను పబ్లిక్ ఐపీ ద్వారా పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌కి కూడా అనుసంధానం చేయనున్నారు. వీటి ఆధారంగా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని నియంత్రించి, వారికి సమాచారం అందజేయడానికి అవకాశం ఉంటుంది.

## ఫ్రీ బస్ పథకంపై కీలక అప్డేట్..

ఏపీ: బస్సుల్లో మహిళలకు ఫ్రీ బస్ జర్నీ పథకాన్ని ఏపీ ప్రభుత్వం ఈ నెల 15 నుంచి ప్రారంభించ నుంది.ఈ పథకం ద్వారా 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇంటర్‌స్టేట్, ఘాట్ రోడ్లు, నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకం వర్తించదు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లు, కండక్టర్ల కొరతను అధిగమించడానికి చర్యలు తీసుకుంటున్నారు. రెండు రోజుల్లో ఈ పథకానికి సంబం ధించిన పూర్తి వివరాలతో కూడిన ఉత్తర్వులను చంద్రబాబు సర్కార్ జారీ చేయనుంది. ఈ ఉత్తర్వుల్లో ఏ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటు ంది, ఏ గుర్తింపు కార్డులు అవసరం వంటి వివరాలు స్పష్టంగా పేర్కొంటారు. ఈ పథకాన్ని ఆగస్టు 15న మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించే అవకాశం ఉంది. ఈ పథకం వల్ల ఏపీఎస్ఆర్టీసీకి చెందిన మొత్తం బస్సుల్లో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. సంస్థలో మొత్తం 11,449 బస్సులు ఉండగా.. వీటిలో 8,458 బస్సుల్లో ఈ పథకం వర్తిస్తుంది. మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడంలో ఆర్టీసీ అధికారులు నిమగ్నమయ్యారు.

**ఉచిత ప్రయాణం వర్తించని బస్సులు**

**ఇంటర్‌స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు..**

కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకం వర్తించదు.

**ఘాట్ రోడ్లలో నడిచే బస్సులు..**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఘాట్‌లలో తిరిగే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదు. ఈ బస్సుల్లో రద్దీ పెరిగితే ఘాట్ రోడ్లలో నడపడం కష్టమని అధికారులు భావిస్తున్నారు.నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సులు: నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణ సదుపాయం ఉండదు.

**డ్రైవర్లు, కండక్టర్ల కొరతను తీర్చడానికి చర్యలు**

ఈ పథకం అమలు వల్ల ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేసిన ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు, కండక్టర్ల కొరతను అధిగమించడానికి కొన్ని చర్యలు తీసుకుంటు న్నారు. ప్రతి డిపోలో రోజువారీ ప్రాతిపదికన తాత్కాలిక డ్రైవర్ల సంఖ్యను పెంచుతున్నారు. ఆయా జిల్లాల ప్రజా రవాణా శాఖ అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని డిపోలలో ఇతర విధులు నిర్వహిస్తున్న కండక్టర్ల విధులు రద్దు చేసి, వారిని బస్సులలో డ్యూటీలకు పంపనున్నారు. కొన్ని బస్టాండ్లలో నాన్‌స్టాప్ బస్సులకు టికెట్లు జారీచేసే గ్రౌండ్ బుకింగ్ కేంద్రాల్లో ఉన్న కండక్టర్లను కూడా బస్సు డ్యూటీలకు కేటాయించనున్నారు. అవసరమైన చోట కండక్టర్లు డబుల్ డ్యూటీలు చేయాలని డిపో మేనేజర్లు కోరుతున్నారు.

## చరిత్రలో జ్ఞాపకమే!

గుంటూరు: శంకర్ విలాస్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. సుమారుగా 70 ఏళ్ల పాటు ఈ వంతెన మీదుగా నగరవాసులు రాకపోకలు సాగించారు. అయితే నగరం విస్తరించడం. ట్రాఫిక్ రద్దీ కారణంగా పాత వంతెన స్థానంలో నాలుగు వరుసల ఆర్వోబీ నిర్మించనున్నారు. రూ.98 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నుంచి కూల్చివేతలు ప్రారంభం కాగా.. స్థానికులు పాత వంతెనతో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

దశాబ్దాల పాటు గుంటూరువాసులకు సేవలు అందించిన శంకర్ విలాస్ పాత బ్రిడ్జి చరిత్రలో కలిసిపోతోంది. శంకర్ విలాస్ పాత వంతెన కూల్చివేత పనులను అధికారులు ప్రారంభించారు. శంకర్ విలాస్ ఫ్లైఓవర్ ను గుంటూరులో సుమారుగా 70 ఏళ్ల కిందట నిర్మించారు. 1958లో శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నిర్మించారు. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాలను అనుసంధానిస్తూ ఉంటుందీ ఫ్లైఓవర్. అయితే పెరుగుతున్న వాహనాల రాకపోకలు, గుంటూరు నగరం విస్తరణ కారణంగా శంకర్ విలాస్ వంతెనను కూల్చివేస్తున్నారు. దీని స్థానంలో.. రూ. 98 కోట్లతో కొత్తగా నాలుగు వరుసల ఆర్వోబీని నిర్మించనున్నారు. ఏళ్ల తరబడిగా ఉన్న ఈ డిమాండ్ ఇటీవల సాకారమైంది. గుంటూరు ఎంపీ, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జోక్యంతో ఈ కల సాకరమైంది.

శంకర్ విలాస్ ఫ్లైఓవర్ విషయానికి వస్తే.. 1958లో అప్పటి సీఎం నీలం సంజీవరెడ్డి దీనికి శంకుస్థాపన చేశారు. 50 ఏళ్ల అవసరాలను తీర్చేలా దీనిని నిర్మించారు. అయితే ఈ వంతెన సుమారుగా 67 ఏళ్లపాటు సేవలు అందించింది. దీనిపై నిత్యం 50 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగించేవి. శంకర్ విలాస్ వంతెన నిర్మాణం తర్వాత పశ్చిమం వైపు గుంటూరు భారీగా విస్తరించింది.

## వైఎస్ జగన్ మేనమామపై టీటీడీ చర్యలు.!

తిరుమల: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై టీటీడీ చర్యలకు సిద్ధమవుతోంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయం బయట మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి రాజకీయ వ్యాఖ్యలు చేశారని టీటీడీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలను టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మీద తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. రవీంద్రనాథ్ రెడ్డి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల విలేకర్లతో మాట్లాడుతూ రవీంద్రనాథ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రవీంద్రనాథ్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు, ఆరోపణలు చేయడం నిషిద్ధం. అయితే నిబంధనలు ఉల్లంఘించి రవీంద్రనాథ్ రెడ్డి రాజకీయ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తోంది. ఈ నేపథ్యంలో



రవీంద్రనాథ్ రెడ్డి వ్యాఖ్యలను తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది. టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాన్ని ఉల్లంఘించినందుకు రవీంద్రనాథ్ రెడ్డి మీద చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు సమాచారం.

ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని రవీంద్రనాథ్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రస్తావన తీసుకువచ్చారు. వైఎస్ జగన్ వెంట ఉన్నామని ఈ ఎన్నికల ద్వారా చెప్పడానికి పులివెందుల ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ కూటమి అరాచకాలకు పాల్పడుతోందని.. వైసీపీ కార్యకర్తలను, పులివెందుల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పంటలు పండటం లేదని ఆరోపించారు.

సూపర్ సిక్స్ పేరుతో దొంగ హామీలు ఇచ్చారని.. వాటిలో ఏ ఒక్కటీ కూడా అమలు చేయడం లేదని రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. 2029లో వైఎస్ జగన్ మరోసారి సీఎం కావాలని జనం కోరుకుంటున్నారన్న రవీంద్రనాథ్ రెడ్డి.. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ద్వారా జగన్ వెంటే పులివెందుల జనం ఉన్నారనే సంగతి తెలుస్తుందన్నారు. ఒక ఊరి నుంచి మరో ఊరికి వెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నారని.. ఓటింగ్ శాతం తగ్గించేందుకు దారుణాలకు పాల్పడుతున్నారని రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ ఎక్కడా జరగలేదంటూ రవీంద్రనాథ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ తలుచుకుని ఉంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నామినేషన్ కూడా వేసేవారు కాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## నేడు భారీ వర్షాలు

ఏపీ: అమరావతి వాతావరణ కేంద్రం భారీ వర్ష సూచన జారీ చేసింది. రానున్న రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ఏపీకి అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు రెయిన్ అలర్ట్ జారీ చేశారు. ఆదివారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. నేడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేశారు.

మరోవైపు, భారత వాతావరణ విభాగం అంచనా ప్రకారం.. ఈ నెల 13న (బుధవారం) వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వర్షాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. మరికొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. శనివారం గన్నవరం, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు వంటి ప్రాంతాల్లో 36 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ప్రాంతాల్లో అధిక వేడిమి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే సమయంలో, వైఎస్సార్ కడప, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కర్నూలు, ఎన్టీఆర్, చిత్తూరు, విజయనగరం జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా వైఎస్సార్ కడప జిల్లా దిగువ కల్వట్లలో సాయంత్రం ఆరు గంటల వరకు 16.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఇక తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో.. ఈరోజు కూడా భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అంటే ఈ జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అత్యవసరం అయితేనే ఇళ్ల నుంచి బయటకు రావాలన్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణం.. పురుషులకు బంపర్ ఆఫర్..!

**తెలంగాణ:** చికెన్ ధరలు ప్రతీ రోజు మారుతూ ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఏ రోజు ఏ ధర ఉంటుందో తెలియదు. ఇలానే స్థిరంగా ఉండాల్సిన బస్సు ఛార్జీలు ప్రతీ రోజు మారుతున్నాయని తెలంగాణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాఖీ పండుగ వేల తమ సోదరితో రాఖీ కట్టించుకునేందుకు ఊర్లకు వెళ్లిన సోదరులకు భారీ షాక్ తగిలింది. రూ.100 ఉండాల్సిన బస్సు ఛార్జీలు దాదాపు 70 శాతం వరకు కొన్ని ఏరియాల్లో పెంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణలో ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెరిగాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పురుష ప్రయాణికులు ఈ ఛార్జీల పెంపుతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 50 నుంచి 100 శాతం వరకు ఛార్జీలు పెంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగల వేళ ప్రజలు తమ సొంత ఊళ్లకు సురక్షితంగా, సులభంగా వెళ్లేందుకు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేయాలి కానీ.. ఇలా ఛార్జీలు పెంచి వారిపై భారం మోపడం సరికాదని విమర్శిస్తున్నారు.




**ఛార్జీల పెంపు వివరాలు..**

వివిధ మార్గాల్లో పెరిగిన ఛార్జీలు సామాన్య ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సోషల్ మీడియాలో నెటిజన్లు వివిధ మార్గాల్లో పెంచిన ఛార్జీల గురించి పోస్టులు పెడుతున్నారు.

నాగర్‌కర్నూల్ నుండి హైదరాబాద్‌కు సాధారణ ఛార్జీ రూ.100 ఉన్నప్పుడు.. ఇప్పుడు అది పెరిగింది. నల్గొండ నుండి మిర్యాలగూడకు సాధారణంగా రూ.60 ఉండే ఛార్జీని రూ.120కి పెంచారు. ఎల్బీ నగర్ నుండి సూర్యాపేటకు రూ.200 ఉండే ఛార్జీని రూ.310కి పెంచారు. జేబీఎస్ నుండి కామారెడ్డికి ఛార్జీ రూ. 240 నుండి రూ.340కి పెరిగింది.

ఈ ధరల పెరుగుదలపై ఒక ప్రయాణికుడు కండక్టర్‌ను అడగగా.. 'పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచింది' అని జవాబు రావడంతో ఆశ్చర్యపోయారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం, దాని భారాన్ని పురుషులపై మోపుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాఖీ పండుగ రోజున సోదరీమణులకు సోదరులు బహుమతులు ఇస్తే.. ప్రభుత్వం మాత్రం పురుష ప్రయాణికులకు ఛార్జీల భారం బహుమతిగా ఇచ్చిందని సోషల్ మీడియాలో వ్యంగ్యంగా కామెంట్లు పెడుతున్నారు. చికెన్ ధరలు లాగా ఆర్టీసీ ఛార్జీలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణ:** అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయన ఒక్కరే బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అనుచరులు ఎవరూ పాల్గొనలేదు. అనంతరం మాట్లాడిన గువ్వల పార్టీలో క్రమశిక్షణగల కార్యకర్తగా పని చేస్తానని చెప్పారు.

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. రాంచందర్ రావు కండువా కప్పి గువ్వలకు పార్టీలోకి ఆహ్వానించటం తోపాటు సభ్యత్వం అందించారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి గువ్వల బాలరాజు రాజీనామా చేసిన విషయం తెలిసిందే.



అనంతరం మాట్లాడిన గువ్వల... బీజేపీలో తన జర్నీని సామాన్య కార్యకర్త మాదిరిగా ప్రారంభిస్తానని చెప్పారు. దేశ రక్షణలో, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న బీజేపీలో సామాన్య కార్యకర్తగా ఉంటానని చెప్పారు. గత రెండు దశాబ్దాలు నిబద్ధన కలిగిన కార్యకర్తగా బీఆర్ఎస్ పార్టీలో పని చేశానని.. అదే స్ఫూర్తిని బీజేపీలోనూ కొనసాగిస్తానని చెప్పారు. తాను పార్టీ మారటానికి అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలకు చెప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు అచ్చంపేట ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు.

తాను ఇలా చేయటానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ముందే తెలిస్తే.. బీఆర్ఎస్ ప్లాన్ బీ అమలు చేసి తన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందన్న కారణంతోనే ఎవరికీ చెప్పకుండా రిజైన్ చేసినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో తనకు చాలా ఏళ్లుగా పరిచయం ఉందని.. ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తాను కొనసాగిస్తాని గువ్వల వెల్లడించారు.

బీజేపీలో చేరకముందు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ నాకంటే పెద్దోడేమీ కాదు. ఆయన విదేశాల్లో చదువుకున్నాడేమో కానీ, నాకున్న అనుభవం ఆయనకు లేదు. రాబోయే రోజుల్లో నేనేంటో కేటీఆర్‌కు చూపిస్తా. ఆయనను గ్రామాల్లో కూడా అడుగుపెట్టనివ్వను' అని గువ్వల బాలరాజు ఘాటుగా విమర్శించారు. తనతో పాటు ఎవరూ పార్టీలో చేరడం లేదని, తాను ఒక్కడినే ఇవాళ బీజేపీలో చేరుతున్నానని ప్రకటించారు. ఈ ప్రకటనతో ఆయన అనుచరులు, ఇతర నాయకులు ఆయనతో కలిసి బీజేపీలోకి వెళ్లలేదని స్పష్టమైంది. అందుకు తగ్గట్లే.. ఇవాళ ఆయన ఒక్కడే బీజేపీలో చేరారు.

## సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు..

**తెలంగాణ:** స్థానిక సంస్థల ఎన్నికలు హైకోర్టు ఆదేశాల ప్రకారమే జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించలేదని.. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ మద్దతునిచ్చి ఇప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయని పొన్నం స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్థానిక సంస్థల ఎన్నికలపై జరుగుతున్న ప్రచారంపై వివరణ ఇచ్చారు. అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు పలికారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ కావాలనే ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైరయ్యారు. ఇప్పటికైనా కుట్రలను మానుకొని బీసీలకు న్యాయం చేయాలని ప్రతిపక్షాలను కోరారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు.. స్థానిక సంస్థల ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించింది. అయితే బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేటప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలైన ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించాలని ఆదేశించింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల స్థితిగతులపై ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయడం, ఈ కమిషన్ సిఫారసుల ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు ఎంత రిజర్వేషన్లు కల్పించవచ్చో లెక్కించడం, మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుం డా చూడటం వంటివి చూడాలన్నారు. ఈ ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పూర్తి చేసి హైకో ర్టుకు నివేదిక సమర్పించిన తర్వాతే ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని హైకోర్టు సూచించి ంది. ఈ ఆదేశాలకు అనుగు ణంగానే తమ ప్రభుత్వం ఎన్నికలను నిర్వహిస్తుం దని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ప్రభుత్వం త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికలకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చిన సర్కార్ బిల్లును రాష్ట్రపతికి పంపింది.




## 'సృష్టి' ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం..

**హైదరాబాద్:** సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. నమ్రత చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. నిరుపేద కుటుంబాల పిల్లలను కొనుగోలు చేసి, సంతానం లేనివారికి అమ్మినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో 40 కోట్ల రూపాయల వరకు మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసు వివరాలను సమర్పించాల్సిం దిగా ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా డాక్టర్ నమ్రత కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే 30 మందిని అరెస్టు చేసి విచారించగా.. పలు కీలక విషయాలు బయటపడ్డాయి. నిరుపేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని వారి పిల్లలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు దళారులను విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ఈ దళారులకు డాక్టర్ నమ్రతకు మధ్య సంబంధాలు ఉన్నాయని పోలీసులు అనుమా నిస్తున్నారు. ఈ దళారుల ద్వారానే ఆమె చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచా రణలో తేలింది. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో గర్భం రాని మహిళలకు పిల్లలను అమ్మి సరోగసి, ఐవీఎఫ్ ద్వారా వారికి జన్మనిచ్చినట్లుగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినట్లు బయటపడింది.

ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత భర్త సురేశ్, ఆమె చెల్లి కీర్తి, పలువురు ఉద్యోగులు ఈ దందాలో భాగమయ్యారు. పిల్లల కొనుగోలుకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు చేసి.. వారిని సంతానం లేని వారికి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డబ్బును వివిధ మార్గాల ద్వారా మనీలాండరింగ్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఇప్పుడు ఈడీ దృష్టి పెట్టింది. మొత్తంగా హవాల రూపంలో పిల్లల్ని విక్రయించి రూ.40 కోట్ల వరకు సంపాదించనట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 86 మంది పిల్లల్ని చైల్డ్ ట్రాఫికింగ్ చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈడీ ఎంట్రీతో కేసు మరింత కీలక మలుపు తీసుకుంది. డాక్టర్ నమ్రత ఆర్థిక లావాదేవీలు, ఆమెకు సంబంధించిన ఆస్తుల వివరాలపై ఈడీ దృష్టి సారించింది. పోలీసుల దర్యాప్తు, ఈడీ విచారణ పూర్తి కాగానే ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## నాగార్జునసాగర్ గేట్లు మళ్లీ ఓపెన్

**శ్రీశైలం:** తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, శ్రీశైలం, తుంగభద్ర, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వస్తున్న వరద కారణంగా నాగార్జున సాగర్ జలాశయానికి వరద పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు జలాశయం రెండు గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

రెండు గేట్ల ద్వారా 16,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటిమట్టం 590 అడుగుల వరకు చేరుకుంది. గతంలో వచ్చిన భారీ వరదల సమయంలో అధికారులు అన్ని గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.

వరద తగ్గిన అనంతరం వాటిని మూసివేశారు. ఇప్పుడు మళ్లీ వరద ప్రవాహం పెరగడంతో దిగువకు నీటిని వదులుతున్నారు.

శ్రీశైలం జలాశయానికి కూడా జూరాల ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు సాయంత్రం శ్రీశైలం గేట్లను ఎత్తివేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తు తం జలాశయంలో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దిగువన ఉన్న ప్రాజెక్టులకు కూడా వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం..

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు గుడ్‌న్యూస్. ఇకపై ఇండ్ల నిర్మాణం ఏస్థాయిలో ఉంది, బిల్లుల చెల్లింపు తదితర వివరాలు ఈజీగా ట్రాక్ చేయవచ్చు. ఆ వివరాలు పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో అధికారులు మార్పులు చేశారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ వివరాలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో సులభంగా చూసుకోవచ్చు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు శుభవార్త. ఇకపై ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు వంటి సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో మార్పులు చేసి, లబ్ధిదారుల సమాచారాన్ని నేరుగా చూసుకునే వీలు కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ సౌకర్యం వల్ల లబ్ధిదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. కార్యాలయాల చుట్టూ తిరిగేందు సమయం, డబ్బులు వృథా అవుతుండగా.. ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు వెబ్‌సైట్‌లో మార్పులు చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ వెబ్‌సైట్‌లో సమాచారం తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంచారు. దీనివల్ల భాషాపరమైన సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా తమ వివరాలను తెలుసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 లక్షల ఇళ్లను ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేయగా.. వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మార్క్ అవుట్, పునాదులు, గోడలు, స్లాబ్ వంటి నిర్మాణ పనుల వివరాలను



ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగానే లబ్ధిదారులకు నాలుగు విడతలుగా రూ.5 లక్షల ఆర్థిక సాయం విడుదల చేస్తున్నారు.

తమ ఇంటి నిర్మాణ బిల్లు ఏ స్థాయిలో ఉంది? ఏ అధికారి వద్ద ఆగిపోయింది? వంటి వివరాల కోసం లబ్ధిదారులు గతంలో హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయాలు, కలెక్టరేట్లు, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ సమాచారం అంతా ఆన్‌లైన్‌లోనే లభిస్తుంది. బిల్లు ఏ కారణంతో ఆగిపోయిందో కూడా తెలుసుకునే వీలు ఉండటంతో, లబ్ధిదారులు ఆ లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.

**ఆన్‌లైన్‌లో వివరాలు చెక్ చేయడం ఎలా?**

లబ్ధిదారులు తమ వివరాలు తెలుసుకోవడానికి %https://indirammaindlu.telangana.gov.in%/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

వెబ్‌సైట్‌లో 'అప్లికేషన్ సెర్చ్' బటన్‌పై క్లిక్ చేయాలి.ఆ తర్వాత 'సెర్చ్ బై' ఆప్షన్‌లో ఆధార్ లేదా మొబైల్ నెంబర్ వంటి వివరాలను ఎంచుకోవాలి.

వివరాలు నమోదు చేయగానే, స్క్రీన్‌పై లబ్ధిదారుని పూర్తి సమాచారం, ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు తేదీలు, చెల్లించిన మొత్తం వంటి వివరాలు కనిపిస్తాయి.

అంతేకాకుండా, లబ్ధిదారుల సమాచారంలో ఏవైనా లోపాలు ఉంటే, అవి కూడా వెబ్‌సైట్‌లో కనిపిస్తాయి. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు.




## ఇక నుంచి వారికి ఉచిత విద్య..

**తెలంగాణ:** కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.

కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది.

**ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య..**

డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025–26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది.

**ప్రణాళిక లక్ష్యాలు, ప్రయోజనాలు..**

యూనివర్సిటీ నినాదం "Education at your doorstep"కు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు.

ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక వల్ల చదువుకు దూరంగా ఉన్న ఆదివాసీ యువత తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇటీవల చదువుతో పాటే.. నెల నెలా స్టైఫండ్ పొందేందుకు ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే.

ఈ ప్రణాళికలో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ హెల్ప్ డెస్క్ లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 40-23680333 / 040-23680555.. కాల్ సెంటర్ : 1800 5990 101 లేదా వెబ్ సైట్.. %www.braou.ac.in | www.online.braou.ac.in%ను సంప్రదించవచ్చు.

## త్వరలో ఏఐ యూనివర్సిటీ..

**గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్**

**తెలంగాణ:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. విద్యార్థులు, నిపుణుల కోసం ప్రత్యేకంగా ఒక ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా సాంకేతిక రంగంలో నూతన శకం ప్రారంభం కానుందని చెప్పారు. తెలంగాణలో కృత్రిమ మేధస్సు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తూ.. విద్యార్థులు, నిపుణుల కోసం ఒక ప్రత్యేక ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ యూనివర్సిటీ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందిస్తుందని చెప్పారు. శనివారం (ఆగస్టు 9) రాయదుర్గంలోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఏప్యాప్పిస్ సంస్థ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.


ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక అభివృద్ధికి ఒక ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. గతంలో నగరంలో కేవలం మూడు యూనికార్న్ కంపెనీలు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 30–40కి పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఏప్యాప్పిస్ సంస్థ విస్తరణ ప్రణాళికలు**

ఏప్యాప్పిస్ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ సంస్థ కెనడాలోని గ్లోబల్ ఒరాకిల్‌తో కలిసి పనిచేస్తోందని, ప్రస్తుతం ఉన్న 200 మంది సిబ్బందిని రాబోయే రెండేళ్లలో 500 మందికి పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ విస్తరణలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో 400 సీట్ల సామర్థ్యం గల గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.

పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ రతాయచ!
భజతాం కల్ప వృక్షాయ నమతాం కామధేనవే!!

# శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవ ఆరాధన మహోత్సవాలు



పరమపూజ్య
శ్రీ సుయతీంద్రతీర్థులు
పూర్వపీఠాధిపతులు





శ్రీ సుబుధేంద్ర తీర్థులు
పీఠాధిపతులు,
శ్రీ రాఘవేంద్రస్వామి మఠం,
మంత్రాలయం

ఆరాధన మహోత్సవాలు 08-08-2025 నుండి 14-08-2025 వరకు జరుగును

## మహారథోత్సవం

తేది: 12-08-2025 మంగళవారం జరుగును.
స్వామి వారి మహారథోత్సవం చూతము రండి.. రారండి..!



పవిత్ర తుంగభద్రా నదీ తీరాన శ్రీ మంత్రాలయ క్షేత్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గురు రాఘవేంద్ర స్వామి వార్ల 354వ సప్త ఆరాధన మహోత్సవాలలో పాల్గొని, శ్రీ స్వామి వారి మూల బృంధావన దర్శన భాగ్యాన్ని కనులారా తిలకించి, రాఘవరాయుడి ఆశీర్వాదములను పొంది స్వామి వారి కృపా కటాక్షమునకు పాత్రులు కాగలరని మనవి.

శ్రీ రాఘవేంద్రస్వామి మఠం, మంత్రాలయం, కర్నూలు జిల్లా. ఆంధ్రప్రదేశ్.


Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,